క్లుప్తంగా

ముగిసిన నామినేషన్ల పర్వం

37 నామినేషన్లకు గాను 25 మంది అభ్యర్థులు



రిటర్నింగ్ అధికారి జివి రమణాకాంత్ రెడ్డి

గురజాల : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మొదటి ఘట్టం నామినేషన్ల పర్వం గురువారం తో ముగిసింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి జివి రమణాకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 18 నుంచి గురువారం వరకు మొత్తం 37 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వీటిలో 25 మంది అభ్యర్థులు నామినేషన్లు ఇచ్చినట్లు రెవెన్యూ డివిజన్ అధికారి, రిటర్నింగ్ అధికారి జివి రమణాకాంత్ రెడ్డి తెలిపారు. 26వ తేది నామినేషన్లు స్రూటినీ చేయడం జరుగుతుందన్నారు. 29వ తేదీ లోపు అభ్యర్థులు ఎవరైనా నామినేషన్లు ఉపసంహరణ చేసుకునే అవకాశం ఉందన్నారు.

దుర్గి ఏపీ మోడల్ స్కూల్‌లో 88.5శాతం ఉత్తీర్ణత



దుర్గి : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 88.5 శాతం ఉత్తీర్ణతతో ఏపీ మోడల్ స్కూల్ మండలంలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు గురువారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి బాలస్వామి మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలన్నింటిలో అత్యధిక మార్కులను తమ విద్యార్థినులు సాధించారన్నారు. ఐదుగురుకి 550కి పైగా మార్కులు వచ్చాయన్నారు. 568 మార్కులతో కె నవ్య ప్రథమ స్థానం పొందగా 564, 556 మార్కులతో వరుసగా యు శ్రీలక్ష్మి, కె రేణుక ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారన్నారు. 87 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా 21 మంది 500కు పైగా మార్కులు సాధించడం విశేషమన్నారు. తెలుగు, హిందీ సబ్జెక్టుల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



కారెంపూడి: కారెంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన పది యాదవ కుటుంబాలు టీడీపీని వీడి గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రభుత్వ విప్, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే) వారందరికి వైఎస్సార్‌సీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పీఆర్కే వారందర్ని పేరు పేరునా పలకరించి వైఎస్సార్ కుటుంబంలో చేరుతున్నందుకు అభినందనలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి, సంక్షేమమే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ అని పీఆర్కే పేర్కొన్నారు. పార్టీ పురోగతికి సహకరించిన వారందరికి పార్టీ తగిన గుర్తింపునిస్తుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పంగులూరి చిన వెంకటనర్సయ్య, పార్టీ నాయకులు రామదేని ఆంజనేయులు పాల్గొన్నారు.

సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అండగా ఉందాం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి



మాచర్ల రూరల్ : జగనన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పనితీరును మెచ్చి పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అలుగురాజు పల్లి గ్రామంలో టీడీపీ కి చెందిన 10 కుటుంబాల వారు ఆ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలోకి చేరిన సందర్భంగా మాట్లాడారు. ప్రజలు నివసించే గ్రామాల్లోనే సచివాలయం, రైతు భరోసా, వైఎస్సార్ క్లీనిక్‌ల వంటి ప్రభుత్వ భవనాలు నిర్మించి అధికారులను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. గ్రామంలో ప్రభుత్వ బడులను కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్ది పేద పిల్లలకు ఇంగ్లీషు బోధనను అందించిన సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా మేకల శ్రీనివాసరావు, తన్నీరు ఆది నారాయణ, తన్నీరు మల్లయ్య తదితర 10 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తన్నీరు ప్రసాద్, భాగం భాస్కర్, మేకల బాల కోటయ్య, వెంపరాల కొండలు, తన్నీరు చిన్న కోటయ్య, చిన్న చెన్నయ్య, డా'' పి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

దోమల నివారణతోనే మలేరియా దూరం



ర్యాలీ నిర్వహిస్తున్న మలేరియా అధికారులు



మాచవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్లు, పీహెచ్‌సీ సిబ్బంది

రెంటచింతల: నివాస పరిసర ప్రాంతాల్లో దోమల నివారణతోనే మలేరియాను దూరం చేయవచ్చని స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సీహెచ్‌సీ సెంటర్ నుంచి రెంటచింతల గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధుల్లో మలేరియా చాలా ప్రమాదమని, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా దోమ తెరలను వాడాలని, నివాస పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారాన్ని గ్రామాల్లో డ్రైడేగా పాటించాలన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించినపుడే వ్యక్తిగత శుభ్రతతోపాటు నివాస పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ కోటేశ్వరరావు, ఎంపీహెచ్ఈవో ఏడి శర్మ, మలేరియా సబ్ యూనిట్ ఆరోగ్య పర్యవేక్షకులు సీహెచ్ అంకమ్మరావు, లక్ష్మి ప్రసన్న, నిర్మల, ఆరోగ్య కార్యకర్తలు, మలేరియా సిబ్బంది, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.



దాచేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

దాచేపల్లి : మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ పి. సుచరిత అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దాచేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుచరిత మాట్లాడుతూ దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధుల్లో మలేరియా చాలా ప్రమాదకరమైందన్నారు. దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల తెరలను వినియోగించాలని చెప్పారు. దోమలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో పట్టాభి, కమ్యూనిటీ హెల్త్ అధికారి కె. కృష్ణకుమార్, సూపర్‌వైజర్లు జీ. లక్ష్మయ్య, షేక్. శివబాబు, పీఎల్, సరస్వతి, ఎం. మేరికుమారి తదితరులు పాల్గొన్నారు.

మలేరియా పట్ల అవగాహన ఉండాలి

మాచవరం: మలేరియా పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పలువురు వక్తలు అన్నారు. మండల కేంద్రమైన మాచవరంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దోమ తెరలను వాడాలని, దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

24 మంది అభ్యర్థులు.. 40 సెట్ల నామినేషన్లు

నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. శ్యాం ప్రసాద్



మాచర్ల రూరల్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చివరి రోజున మాచర్ల నియోజక వర్గంలో మొత్తం 24 మంది అభ్యర్థులు 40 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. శ్యాం ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 29న నామినేషన్ ఉపసంహరణ తరువాత పూర్తి జాబితాను విడుదల చేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో మొదటగా నామినేషన్ ర్యాలీ కార్యక్రమంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించామన్నారు. ఎన్నికల నిర్వాహణ కోసం పనిచేసే ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే 542 మంది పిఓలు, ఎపిఓలున్నారని, 858 ఓపిఓ, మైక్రో అబ్జర్వర్స్ 74, సెక్టార్ ఆఫీసర్లు 28, ఎపిఓలతో కలిపి సుమారు 2వేల మందికి పైగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశముందని, వీరికి మే 5, 6, 7 తేదీల్లో జెడ్పిహెచ్ బాలికోన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

టీడీపీ వారి పై రెండు కేసులు నమోదు

నామినేషన్ సందర్భంగా అనుమతులు లేకుండా డిజె, బాణాసంచాలు కాల్చటమే కాకుండా ఒకటిన్నర అడుగుల ఎత్తులో మించి జెండాలు ఉపయోగించటం పై టీడీపీ అభ్యర్థి పై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అంతరాష్ట్ర చెక్ పోస్టు తనిఖీలలో రూ. 24,47,324 లను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మంజునాథ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్లు షేక్ బాషా, సుధాకర్ శర్మ, ఆర్ఐ శ్రీనివాసరావు తదితరులున్నారు.

ఘనంగా నల్లంత ఆంజనేయ స్వామి తిరునాళ్ల వేడుకలు



రొంపిచర్ల: మండలంలోని మాచవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నల్లంత ఆంజనేయస్వామి 42 వార్షికోత్సవ తిరునాళ్ల వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు వందలాది మంది ఉదయం నుండే ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు నిర్వహించి ప్రాంగణంలో పొంగళ్లు చేశారు. స్వామి వారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. రైతులు తమ పశుసంపదైన ఆవులు, మేకలు, పాడి గేదెలు, అరకటెద్దులను దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. దేవాలయంలో హరేరామ హరేకృష్ణ, కృష్ణకృష్ణ హరే హరే భజనా కార్యక్రమాలు నిర్వహించారు. తిరునాళ్లలో రొంపిచర్ల పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



నరసరావుపేట రూరల్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగ ప్రజలు సహకరించాలని రూరల్ సీఐ మల్లికార్జున తెలిపారు. మండలంలోని కేఎం అగ్రహారంలో గురువారం ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ హింసకు తావులేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేవిధంగా పోలీసు శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి ఘటనలు జరిగినా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐలు రోశయ్య, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

యడ్లపాడు: బాలిక అదృశ్యంపై యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేసవి సెలవుల నిమిత్తం తాడేపల్లికి చెందిన బాలిక (17) మండలంలోని బోయపాలెం గ్రామంలోని బంధువుల ఇంటికి ఇటీవల వచ్చింది. ఈనెల 18వ తేదీన బాలిక కనిపించకుండా పోవడంతో బాలిక కుటుంబ సభ్యులు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన సింగరయ్య యాదవ్

పిడుగురాళ్ల : రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు జంగాల సింగరయ్య యాదవ్ పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా జంగాల సింగరయ్య యాదవ్ మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వల్ల వేరే పార్టీవారితో కలవడం జరిగిందని, ఆ పొరపాటు గ్రహించి వెంటనే తెల్లవారుజామున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరడం జరిగిందన్నారు. గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాసు మహేష్‌రెడ్డి గెలుపుకోసం, నర్సరావుపేట పార్లమెంట్ పరిధిలో అనిల్‌కుమార్‌యాదవ్ గెలుపు కోసం అహర్నిశలు పని చేస్తానని, ప్రతి ఒక్కరినీ కలుపుకు పోయి, వారు గెలుపొందేలా పని చేస్తానన్నారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలు మరిచిపోలేరన్నారు. రానున్న రోజుల్లో గురజాల నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న జంగాల సింగరయ్య యాదవ్

కార్మిక పోరాటాలను బలోపేతం చేయండి

ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి

నరసరావుపేట: గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బి.కొండారెడ్డి మండిపడ్డారు. గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌జీవో హోంలో మేడే కరపత్రాల ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులను దోపిడీ పీడనలకు గురిచేస్తున్న కార్పొరేట్ సంస్థలు సంఘటితమై కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చాయన్నారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో ఈ దేశాన్ని కషాయ మయం చేస్తున్న మోడీ ప్రభుత్వం ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. ఈ మధ్య ఆదివాసీలను అంతం చేసేందుకు సాయుధ పోలీసు బలగాలను రంగంలోకి దింపి 79 మంది అమాయక ఆదివాసీ ప్రజలను దారుణంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. చికాగో అమరుల త్యాగాల స్ఫూర్తితో కార్మిక పోరాటాలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్న ప్రగతిశీల కార్మిక సమాఖ్య మేడే ఒకటవ తేదీ నుంచి ఐదవ తేదీ కార్ల్‌మార్క్స్ జయంతి వరకు ఊరూరా నిర్వహించే మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కరపత్రాల ఆవిష్కరణలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు కంబాల ఏడుకొండలు, దేవదానం, సాల్మన్‌రాజు, చైతన్య గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాసరి శ్రీనివాసరావు, బంగారు బాబు, కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపూడి చిన్నప్రసాద్, సహాయ కార్యదర్శి జక్కా బ్రహ్మయ్య, స్వరూప్, అశ్విని, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిలార్, ఎంసీపీఐ రెడ్ బాషా పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ ప్రతిష్ట మహోత్సవం

దుర్గి : మండలంలోని పోలేపల్లి గ్రామంలో శ్రీ కోదండరామస్వామి ఆలయంలో సీతారాములు, ఆంజనేయ స్వామి మూలవిరాట్‌ల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

విజయవాడ భువనేశ్వరి పీఠాధిపతులు పరమ హంస హరి వజ్రాచార్యులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి చేతుల మీదుగా ఆలయంలో విగ్రహాలను సీతారామ, లక్ష్మణ విగ్రహాలతో పాటు, ఆలయం ముందు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠను నిర్వహించారు. గ్రామస్థులు దాదాపుగా రూ. 80లక్షలకు పైగా వ్యయంతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. గత ఐదు రోజులుగా 18 మంది ఋత్వికులతో వేదమంత్రోచ్ఛారణల నడుమ యజ్ఞాలు నిర్వహించారు. వేద పండితులు వెంపటి వంశీకృష్ణ శర్మ, జి కాశీ కోటేశ్వరశర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 11గంటల నుంచి మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు, వేలాదిమంది స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంపటి పురుషోత్తమ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బూసాని వెంకటరాజు, బూసాని జానకయ్య, నామసాని సత్యనారాయణ, బూసాని చిన రామచంద్రయ్య, ఎంపీటీసీ నామసాని ఆంజనేయులు పాల్గొన్నారు.



పోలేపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆలయం

27న పాడుతా హాయిగా పాటల పోటీలు

వెల్దుర్తి : తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఈ నెల 27న మానుకొండ కళ్యాణ మండపంలో శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం పాడుతా హాయిగా పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్యాబినెట్ గెస్ట్ చుండూరు వెంకటేశ్వర్లు తెలిపారు. రాత్రి 7గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాల గాయకులు పాల్గొని తమ ప్రతిభ చాటుకోవాలని కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల, పల్నాడు వారి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలు పాడుతా హాయిగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే ఈ ఏడాది కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కల వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రథమ బహుమతిగా రూ. 5వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 4వేలు, తృతీయ బహుమతిగా రూ. 3వేలు, కన్సలేషన్ బహుమతిగా రూ. 1000 అందచేయనున్నట్లు పేర్కొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ రూ. 300 చొప్పున బహుమతి అందచేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు అన్నీ వయసుల వారు అర్హులే. ఎంపికైన వారికి ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. గాయకులు నెంబర్లు 94408 35472, ఒరుగంటి చెన్నకేశవరావు 98490 65882ను సంప్రదించాలన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే మనందరి లక్ష్యం

- జడ్పీ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి
- వైఎస్సార్ సీపీ ప్రచారానికి అపూర్వస్పందన

రెంటచింతల: మే 13న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ పథకాల రథసారధి సీఎం జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ విజయమే మనందరి లక్ష్యం కావాలని జడ్పీ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రెంటచింతల, కొత్తపాలువాయి గ్రామాల్లో మాచర్ల వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలంటూ ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తల్లి రాములమ్మ, చెల్లెలు జె.నాగమణి పార్టీ నేతలతో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా లంచాలు, వివక్షలేని సుపరిపాలన రావాలన్నా, అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలన్నా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నకు అండగా ఉండాలన్నారు. రెండు గ్రామాల్లో ప్రజల నుంచి అపూర్వస్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేర్ల చౌడమ్మ, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మ రెడ్డి, జిల్లా పార్టీ నేతలు పూజల రామయ్య, మోర్తల ఉమ, దుర్గి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్‌రెడ్డి, పార్టీ నేత లు జువ్వాజి సాంబిరెడ్డి, పేర్ల ముత్తయ్య, తుమ్మా ఇన్నారెడ్డి, పల్లెర్ల కోటిరెడ్డి, పమ్మి సీతా రామి రెడ్డి, కట్టమూరి శ్రీనివాసరావు, కొమ్మారెడ్డి మర్రెడ్డి, యు. రామాంజనేయరెడ్డి, ఏలూరి సత్యం, నాళం చినబాబు, యేచూరి కొండలు, బి. తిరుపతిరావు, డేగల సంసోన్, కాయితి వెంకటరెడ్డి, డేగల సామేల్, రత్నబాబు, గుండా కిశోర్ తదితరులున్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జడ్పీ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, పీఆర్కే అమ్మ రాములమ్మ

ఐదేళ్ళ పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవి

విజయపురిసౌత్: కులమతాలు, పార్టీలకతీతంగా ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవి అన్నారు. గురువారం మాచర్ల మండలంలోని ఏకోనాంపేట, నారాయణరెడ్డి పురం, ఏడోమైలు, విజయపురిసౌత్ గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా ఏడోమైలు గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో పెద్దలు, వృద్ధులను, మహిళలను ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి కరపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల జెడ్పీటీసీ పెద్ద మల్లుస్వామి, వైస్ ఎంపీపీ సుజాత కోటిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శేరెడ్డి వీరారెడ్డి, పార్టీ మండల నాయకుడు బూడిద శ్రీనివాసరావు, రెంటచింతల మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరిదేవి, మాచర్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆదిరాల నాగమణి, అనంతరావమ్మ, ఏకోనాంపేట సర్పంచ్ జింకల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, పార్టీ మాచర్ల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బ్రహ్మానాయక్, నాయకులు పెరుమాళ్ళ వెంకట్రామయ్య, బూడిద సైదులు, పెద్ద మంత్రూనాయక్, మాజీ సర్పంచ్ స్వామి నాయక్, రాజునాయక్, పూర్ణయ్య, బ్రహ్మాజీ, జింకల పెద్ద వెంకటేశ్వర్లు, పొందుగుల సత్యనారాయణరెడ్డి, స్థానిక మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కారే మునలయ్య, పూరి, ఆనంద్, డి సుబ్రహ్మణ్యం లాకా వెంకట రమణ, ఎస్ మస్తాన్, వంకాయలపాటి రామదాసు, బీర్నీడిరమేష్, కె అప్పలస్వామి, బాలమ్మ పాల్గొన్నారు.



ఏడోమైలు గ్రామంలో ప్రచారం చేస్తున్న ప్రభుత్వవిప్ పీఆర్కే సతీమణి రమాదేవి

అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ

రెంటచింతల: మండలంలోని సత్రశాల ఏపి జెన్‌కో టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ముందు ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద మండల ఎన్నికల నియమ నిబంధనల పర్యవేక్షణ అధికారి కె. పాపయ్య నేతృత్వంలోని బృందం గురువారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ గ్రామాలలో పర్యటిస్తూ, చెక్‌పోస్టలను వద్ద తనిఖీలు చేపడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమాళిని పటిష్ఠంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మే 13 న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఎన్నికల కోడ్ ఉన్నందున వాహనాల్లో పరిమితికి (రూ.10 వేలు) మించి నగదు, నిషేధించిన మద్యం, ఎక్కువ మొత్తంలో బంగారం, వెండి, తదితర విలువైన వస్తువుల తరలింపును నియంత్రించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు కూడా గ్రామాల్లో ఎక్కడైనా ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించి వ్యతిరేక పనులకు పాల్పడుతున్న విషయం తెలిసిన వెంటనే నూతనంగా ఏర్పాటు చేసిన సి-విజిల్ యాప్ ద్వారా తమ బృందానికి సమాచారం అందించాలని కోరారు. ప్రజల ఇచ్చిన సమాచారం మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడతామన్నారు.



అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ చేస్తున్న మండల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కె. పాపయ్య

మాచర్ల చరిత్రలో రూ.3292 కోట్లతో అభివృద్ధి

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి

దుర్గి : మాచర్ల నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం రూ. 3292 కోట్ల నిధులను వెచ్చించి సీఎం జగన్ అభివృద్ధికి కృషి చేశారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. గడిచిన 58 నెలల కాలంలో అక్కా, చెల్లెమ్మలకు, అవ్వా తాతలకు, రైతున్నలకు విద్యార్థిని, విద్యార్థులకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను చేపట్టిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిని మళ్లీ గెలిపించుకోవటానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు.

గురువారం దుర్గి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ విప్ పిఆర్కే నేతృత్వంలో కేవలం దుర్గి మండలానికి రూ. 212కోట్లుతో డిబిటి, నాన్ డిబిటి రూపంలో లబ్ధిదారులకు మేలు జరిగిందన్నారు. మండలంలోని 11 సచివాలయాలు, 11 రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించి గ్రామ రూపురేఖలను మార్చింది వైఎస్సార్‌సీపీనే అన్నారు. నాడు నేడు కింద 36 పాఠశాలలను రూ. 10కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఎఎంసి మాజీ చైర్మన్ వెలిదండి గోపాల్ మాట్లాడుతూ దుర్గి మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి ఒక్కరికీ మేలు చేసిన ఘనత ప్రభుత్వ విప్ పిఆర్కేకే దక్కుతుందన్నారు. జెడ్పిటీసీ సభ్యులు శెట్టిపల్లి యలమంద మాట్లాడుతూ సీఎం జగన్ పేదల పక్షాన నిలబడి పెత్తందార్లతో పోరాడుతున్నారని, ఆయనకు మనమంతా మద్దతుగా నిలబడి, పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ విభాగం అధ్యక్షుడు యకటీల బుచ్చిబాబు, మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల ఏడుకొండలు, సర్పంచ్ రాయపాటి మాణిక్యం, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చింతా రామకృష్ణ, చాట్ల రమేష్, తోటకూర వెంకటేశ్వర్లు, చెన్నుపాటి సీతారామయ్య పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సాయి, జెడ్పీటీసీ యలమంద, గోపాల్